స్వర్ణోత్సవాలకు రావాలని ఎంపీ చామలకు ఆహ్వానం



ఎంపీ చామలకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న భజన మండలి ప్రతినిధులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 1 : పట్టణంలోని పాండురంగ భజన మండలి స్వర్ణోత్సవాలకు రావాలని భజన మండలి ప్రతినిధులు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 4, 5, 6 తేదీల్లో నిర్వహించనున్న స్వర్ణోత్సవాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు చక్రాల నరసింహ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, నాయకులు కరుణాకర్‌రెడ్డి, బోగ స్వామి పాల్గొన్నారు.

చేనేత పరిరక్షణకు ప్రభుత్వం కృషి

- కేంద్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1 : చేనేత వస్త్రాల బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినకుండా చేనేత పరిశ్రమను పరిరక్షించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని కేంద్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కళా పునర్విహ్యాండ్లూమ్ యూనిట్‌ను బుధవారం ఆయన సందర్శించారు. మగ్గాలపై వస్త్రాల తయారీ విధానం, రంగుల అద్దకం, నూలు తయారీ విధానాలను ఆయన పరిశీలించారు. యూనిట్ నిర్వహణ, ప్రభుత్వం చేయూత మార్కెటింగ్, యూనిట్‌లో ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, కార్మికుల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో ప్రింటెడ్ ఇక్కత్ డిజైన్లతో చీరెలు తక్కువ ధరకు లభిస్తున్నాయని, నేసిన చీరెలకు ఆదరణ తగ్గి ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. నకిలీ చేనేత వస్త్రాలకు చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వృత్తి విద్యలో రాణిస్తున్న యువకులకు చేయూత ఇస్తామని చెప్పారు. యువకులు పదిమందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రాంతీయ చేతి వృత్తులను పరిరక్షించుకోవాలని, ప్రభుత్వ పథకాల

కళా పునర్విహ్యాండ్లూమ్ యూనిట్‌లో చిటికీని పరిశీలిస్తున్న కేంద్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ చైర్మన్ మనోజ్‌కుమార్

ద్వారా రుణాలు తీసుకొని యువకులు వృత్తి విద్యలో ముందడుగు వేయాలని సూచించారు. పోచంపల్లి ఇక్కత్ చీరెలకు ప్రింటెడ్ చీరెల ఇబ్బందులు తీరుస్తామని, చేనేతకు అవసరమైన అధునాతన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని అన్నారు. కళా పునర్విహ్యాండ్లూమ్ యూనిట్ నిర్వాహణను చూసి సాయిని భరత్, సాయిని భాస్కర్‌ను అభినందించారు. ఆయన వెంట రాష్ట్ర ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ ఎంఎన్ సుధాకర్, సాయిని భరత్ ఉన్నారు.

'రాజ్యాంగ రక్షణకు కేంద్రంపై పోరాటం చేయాలి'

రాజ్యాంగ రక్షణ సదస్సులో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు

వలిగొండ, జనవరి 1 : భారత రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ, దళితులపై దాడులకు వ్యతిరేకంగా కేంద్రంపై పోరాటం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మండలంలోని పులిగిల్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన రాజ్యాంగ రక్షణ సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగాయన్నారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించి ఆయనను కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో నాయకులు దొడ్డి భిక్షపతి, వేముల నాగరాజు, వేముల అమరేందర్, దావీద్, ఆనంద్, నరసింహ, నరేశ్‌కుమార్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆలేరులో విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు

ఆలేరు టౌన్, జనవరి 1 : పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో ఎస్ఐ కె.రజనీకర్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న నలుగురిని, మరో ఆటో డ్రైవర్‌ను పట్టుకున్నారు. ఐదుగురిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనదారుడికి బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్ష చేస్తున్న ఎస్ఐ రజనీకర్

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

రాజాపేట, జనవరి 1 : మండలంలోని రేణికుంట గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. వారి తండ్రి మిత్రుడు కర్రె వెంకటేశం స్నేహితులతో కలిసి ఒంటరి అయిన బాలిక కర్రె నిఖిత పేరు మీద బ్యాంకులో రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాలను బుధవారం అందజేశారు. గ్రామ మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మా నర్సిరెడ్డి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు.

బాలికకు ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నర్సిరెడ్డి

ఆత్మకూర్(ఎం)లో పారిశుధ్య పనులు

ఆత్మకూరు(ఎం) వీధులను శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

ఆత్మకూరు(ఎం), జనవరి 1 : మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. వీధులు, మురుగు కాల్వలను శుభ్రపరిచి చెత్తను తొలగించారు. గ్రామ పరిశుభ్రత కోసం రోజూ పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్‌కుమార్ అన్నారు.

ఆర్థిక సాయం

అడ్డగూడూరు, జనవరి 1 : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామానికి చెందిన బాసాని వీరయ్య ఇటీవల మృతిచెందగా.. బుధవారం దశ దినకర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు రూ.17వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దామెర్ల వీరయ్య, చెరుకు సింహాద్రి, అక్కెనపల్లి నర్సయ్య, పొన్నాల నర్సయ్య, నాగరాజు, అశోక్, సైదులు, శ్రీను, భగత్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెంచిన కూలి రేట్ల జీఓ వెంటనే విడుదల చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్
- జిల్లా వ్యాప్తంగా గోదాముల వద్ద హమాలీ కార్మికుల సమ్మె

భువనగిరి అర్బన్, జనవరి 1 : సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గోదాముల వద్ద బుధవారం ఎగుమతి, దిగుమతి పనులను నిలిపివేసి సమ్మె చేపట్టారు. సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. హమాలీలు, స్వీపర్లు, కార్మికులకు రెండు సంవత్సరాలకోసారి కూలి రేట్లు పెంచేందుకు గత ప్రభుత్వం జీఓ విడుదల చేసిందన్నారు. దాని ప్రకారం జనవరి 2024 నుంచి కొత్త రేట్లు ఇవ్వాల్సిందని తెలిపారు. ఈ విషయంపై 2024 అక్టోబర్ 10న సివిల్ సప్లయ్ కమిషనర్ సమక్షంలో చర్చలు జరిపి రేట్లు పెంచుటకు ఒప్పదం జరిగిందన్నారు. కానీ.. 3నెలలు అవుతున్నా ఒప్పందాన్ని అమలు చేయడంలేదని విమర్శించారు. జిల్లాలోని భువనగిరి, ఆలేరు, మోత్కూర్, చౌటుప్పల్, రామన్నపేట గోదాములలో సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి జీఓను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ భువనగిరి అధ్యక్షుడు జి.శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేశ్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య, పరశురాములు, స్వీపర్లు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : గోడౌన్ వద్ద సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

క్వింటాకు రూ.29 ఇవ్వాలి

ఆలేరు టౌన్ : జీఓ ప్రకారం హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతికి క్వింటాకు రూ.26నుంచి 29 రూపాయలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరులోని సివిల్ సప్లయ్ గోదాము వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. హామీలను అమలు చేసేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పల్లె శ్రీనివాస్, కొరుటూరు శ్రీనివాస్, పల్లె వెంకటయ్య, బీరయ్య, చంద్రయ్య, వెంకటేశ్, సుశీల పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల సమ్మె

చౌటుప్పల్ : పెంచిన కూలి రేట్ల జీఓ విడుదల చేయాలని మార్కెట్ యార్డు ఆవరణలో గోడౌన్ వద్ద హమాలీ కార్మికులు బుధవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హమాలీ కార్మికులు, స్వీపర్లకు రూ.10లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, హమాలీలు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

ఆలేరు టౌన్ : సమ్మెలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు వెంకటేశ్

స్వర్ణతాపడానికి పెన్షనర్ల సంఘం విరాళం

యాదగిరిగుట్ట, జనవరి 1 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దివ్య విమానగోపురం స్వర్ణతాపడానికి ఆలయ పెన్షనర్ల సంఘం రూ.1,01,116 విరాళం ఇవ్వనున్నట్లు సంఘం అధ్యక్షుడు నరసింహారావు తెలిపారు. పట్టణంలో బుధవారం సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించి పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. దేవస్థాన విశ్రాంత ఉద్యోగులు స్వామివారి దర్శనానికి వెళ్లేందుకు ఇబ్బందులు అవుతున్నట్లు సభ్యులు తెలుపగా.. ఆలయ ఈఓ భాస్కర్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా తీర్మానించారు. సమావేశంలో సంఘం కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు బాలనర్సయ్య, హనుమంతరావు, నర్సింహాచారి పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

రామన్నపేట, జనవరి 1 : మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శ్రీనివాస్‌కు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు శివరాం(21) రెండు సంవత్సరాలుగా దుబ్బాక గ్రామానికి చెందిన బత్తుల రమేశ్ కోళ్ల ఫారంలో పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి కోళ్లఫారం యజమాని రమేశ్, అతని తండ్రి భిక్షమయ్య, బండారి రాములు, శివరాం కలిసి మద్యం సేవించారు. అనంతరం రాత్రి 11గంటల సమయంలో బండారి రాములును మునిపంపులలోని ఇంటి వద్ద దింపి వచ్చేందుకు శివరాం మోటార్ సైకిల్‌పై వెళ్లాడు. రమేశ్, ఆయన తండ్రి భిక్షమయ్య ఇద్దరూ షెడ్‌లోనే పడుకున్నారు. తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో రమేశ్ లేచి కోళ్లకు నీళ్లు పోయాలని చూడగా శివరాం కనిపించలేదు. ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. దాంతో బయటికి వచ్చి చూడగా కోళ్లఫారంలో తాడుతో ఉరివేసుకొని కనిపించాడు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తన కుమారుడి మృతిపై అనుమానం ఉన్నదని శివరాం తండ్రి శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పి.మల్లయ్య తెలిపారు.

ప్రజాప్రతినిధుల అసమర్థతతోనే సైనిక్ కళాశాల తరలింపు : సీపీఎం

బీబీనగర్, జనవరి 1 : జిల్లా నుంచి మహిళా ఆర్మీ కళాశాల తరలిపోవడానికి ఉన్న తాధికారులు, ప్రజాప్రతినిధుల అసమర్థతే కారణమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని మహిళా ఆర్మీ కాలేజీని బుధవారం పరిశీలించారు. అందులో రాక్‌ఉడ్ ఇంటర్నేషనల్ హైస్కూల్ పనులు జరుగుతున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధా కాలేజ్‌తో 2018లో మహిళా ఆర్మీ కళాశాల కుదుర్చుకున్న రెంటల్ అగ్రిమెంట్ ముగియడంతో రాత్రికి రాత్రే ఘట్‌కేసర్ పరిధిలోని ప్రిస్టన్ కళాశాలకు తరలించడంలో పెద్ద కుట్ర ఉందన్నారు. రెంటల్ అగ్రిమెంట్ సమయం ముగుస్తుండడంతో అప్పుడున్న మహిళా ఆర్మీ కాలేజీ ప్రిన్సిపాల్ పాండురంగశర్మ అన్నంపట్లలోని అగ్రికల్చర్ కాలేజీ బిల్డింగ్ యాజమాని శ్రీనివాసరావుతో మాట్లాడారని తెలిపారు. అందుకు అంగీకరించిన యాజమాన్యం రూ.55 లక్షలు వెచ్చించి భవన మరమ్మతులు కూడా చేసిందన్నారు. ఈ సమయంలో ఆర్మీ కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగశర్మ బదిలీపై వెళ్లారని తెలిపారు. రెండు నెలల క్రితం కళాశాల ప్రిన్సిపాల్‌గా వచ్చిన నిరూప, సోషల్ వెల్ఫేర్ గురుకుల డిపార్ట్‌మెంట్ జాయింట్ సెక్రటరీ శారద కలిసి అన్నంపట్ల గ్రామ పరిధిలోని బిల్డింగ్‌ను పరిశీలించి మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలని చెప్పారన్నారు. అయినా.. రాత్రికి రాత్రే ఘట్‌కేసర్ పరిధిలోని ప్రిస్టన్ కళాశాలకు తరలించడం ఎంతవరకు సమంజమని ప్రశ్నించారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని తరలిపోయిన మహిళా ఆర్మీ కళాశాలను తిరిగి జిల్లాకు తెప్పించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఒవల్దాస్ సతీశ్, శ్రావణ్, శ్రీకాంత్, బాబా పాల్గొన్నారు.

కాలేజీని పరిశీలించి మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

మహిళ లకు స్ఫూర్తి ఆరుట్ల కమలాదేవి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

కొలనుపాకలో ఆరుట్ల కమలాదేవి స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరు రూరల్, జనవరి 1 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే ఆరుట్ల కమలాదేవి మహిళలకు స్ఫూర్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. కమలాదేవి 24వ వర్ధంతి సందర్భంగా మండలంలోని కొలనుపాక గ్రామంలో బుధవారం ఆమె స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభలో తొలి మహిళా ప్రతిపక్ష నాయకురాలిగా, 3పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికై మహిళలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్, మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మోత్కూర్ ఐలయ్య, నాయకులు రవి, ప్రవీణ్, రాజయ్య, కనకయ్య, నర్సింహులు, సిద్దిరాములు, రాజు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆలేరు రూరల్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం రాత్రి యువకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం ఉదయం మహిళలు వాకిట్లో ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకొన్నారు. యువకులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

తుర్కపల్లి,జనవరి1ః నూతన సంవత్సర వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధ ఆలయాలలో ప్రజలు దైవదర్శనాలు చేసుకున్నారు. వేకువజామునే ఇండ్ల ముందు మహిళలు రంగురంగుల రంగవల్లులు వేసినూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి 12గంటలకు 2025 సంవత్సరాన్ని స్వాగతిస్తూ సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువత, పెద్దలు కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. పటాకులు కాల్చారు. బుధవారం ఉదయం మహిళలు, యువతులు ఇండ్ల ముందు రకరకాల రంగులతో ముగ్గులు వేసి నూతన సంవత్సరాన్ని స్వాగతించారు.

తుర్కపల్లిలో ఇంటి ముందు రంగవల్లులు వేస్తున్న మహిళ

ఆలేరు రూరల్ : కొలనుపాకలో ముగ్గు వేస్తున్న మహిళలు

ఆత్మకూరు(ఎం)లో కేక్ కట్ చేస్తున్న మిత్రులు

కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

వలిగొండ, జనవరి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న వెంకట్‌రెడ్డి

క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్

భువనగిరి అర్బన్, జనవరి 1 : పట్టణంలోని జలీల్‌పురాలో గల ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా ఉర్దూ, ఇంగ్లిషు మీడియం పాఠశాల ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి, సెక్రటరీ మహ్మద్ ఖాజం మహ్మద్, మైనార్టీ నాయకుడు ఎండీ ముజీబ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి శుభాకాంక్షలు

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రామన్నపేట, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12గంటలకు యువత కేరింతలు వేస్తూ, బాణసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కట్‌పల్లిలోని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, నాయకులు కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, కన్నెబోయిన బలరాం, ఎస్‌కే చాంద్, పున్న వెంకటేశం, కూనూరు మత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, కిషన్, శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కిశోర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అడ్డగూడూరు, జనవరి 1 : మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను నల్లగొండలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కిశోర్‌కుమార్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ ఎంపీటీసీ పూలపల్లి జనార్దన్‌రెడ్డి, నాయకులు దేవగిరి, ఆంథోని, సైదులు, పరమేశ్, అరవింద్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు అంజయ్య మృతికి కంచర్ల నివాళి

మోత్కూరు, జనవరి 1 : మండలంలోని దత్తప్పగూడేనికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముక్కెర్ల అంజయ్య మృతిచెందాడు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి బుధవారం అంజయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేల సాయం అందజేశారు. అంజయ్య ఉద్యమంలో కీలకంగా పని చేశారని, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు శోభాసోమయ్య, పార్టీ నాయకులు బండి వెంకటేశ్, ఎలుగు యాదయ్య, సత్తయ్య, యాదయ్య, రాములు, అష్రఫ్ జానీ, గంగుమల్లు, యాదగిరి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, అంజిరెడ్డి, మత్స్యగిరి, ఉపేందర్ పాల్గొన్నారు.

బీసీ ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

ధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీసీ సంఘాల నాయకులు

చౌటుప్పల్, జనవరి 1 : కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఈ నెల 3న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను పట్టణంలోని మార్కెట్ యార్డులో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు చిన్నం బాలరాజు, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, సిద్దగోని శ్రీనివాస్ గౌడ్, సుర్వి లింగస్వామి, సుర్వి వినోద్ గౌడ్, కారింగు రాములు గౌడ్, మర్రి మహేందర్ యాదవ్, గంగాదేవి రమేశ్ పాల్గొన్నారు.

'విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి'

విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఆత్మకూరు(ఎం), జనవరి 1 : విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతంగా ఉండాలని పల్లె దవాఖాన వైద్యురాలు దివ్య అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అపరిశుభ్రత వల్లే అనారోగ్యాల పాలవుతారని, రోజూ ఉదయం, సాయంత్రం చేతులు, ముఖం సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వాణి, మరియమ్మ, కృష్ణవేణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.